# సమాజ నిర్మాణంలో కవులు, కళాకారులదే కీలక పాత్ర - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

- కళ, నాటక, సినీ రంగ ప్రముఖులను బనగానపల్లె ప్రజలకు పరిచయం చేసిన అరుణభారతి
- అలరించిన జితేంద్ర మిమిక్రీ ప్రదర్శన
- ఆకట్టుకున్న కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు
- భవిష్యత్తులో అరుణభారతి ఆధ్వర్యంలో కవులు, కళాకారులకు పెద్దపీట వేస్తాం



**బనగానపల్లెరూరల్, మే2, ప్రభాతవార్త:** సమ సమాజ నిర్మాణంలో కవులు, కళాకారుల పాత్ర కీలకంగా ఉంటుందని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో గల ప్రియదర్శిని ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ఎదురుగా శుక్రవారం సాయంకాలం అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ మిమి క్రీ కళాకారుడు జితేంద్రతో మిమిక్రీ ప్రదర్శన, గిన్నీస్ వరల్డ్ రికార్డు హోల్డర్ షేక్ కరీముల్లా, నటరాజ నృత్య కళా మందిర్ వారిచే కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్య ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జ్ చల్లా నవీన్ కుమార్, ప్రముఖ రచయిత ఇనయతుల్లా, గజల్ గాయకుడు మహమ్మద్ మియాలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు రాయలసీమ అంటే కవులు, కళాకారులకు పుట్టినిల్లు లాంటిందన్నారు. ప్రముఖ కవులు యోగివేమన, అన్నమయ్య, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, పుట్టపర్తి నారాయణ ఆచార్యులు, గడియారం శేషాచలం, అష్టావధాని సి.వి.సుబ్బన్న లాంటి ఎంతో మంది మహానుభావులు జన్మించిన నేల రాయలసీమ అని బీసీ రాజారెడ్డి గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత సమాజంలో కవులు, కళాకారులు నిరాధారణకు గురవుతుండడం బాధాకరమన్నారు. కవులు, కళాకారులను ఆదరించేవారు కరువవ్వడంతో ఉన్న అరకొర మంది కూడా నిస్తేజంలో ఉండిపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో కవులు, కళాకారులు కీలక భూమిక పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం బలపడిందన్న, ప్రత్యేక రాష్ట్రం వచ్చిందన్న అందులో ప్రధాన పాత్ర కవులు, కళాకారులదేనన్నారు. బనగానపల్లె అరుణభారతి ఆధ్వర్యంలో పలు సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కవులు, కళాకారులకు పారితోషకం అందజేయడంతోపాటు వారిని ఘనంగా సత్కరించి తమ వంతుగా చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. ప్రముఖ సినీ నటులు సుమన్, జయప్రకాష్‌రెడ్డి, నాగినీడు, శివారెడ్డి, కవులు గరికపాటి నరసింహారావు, గోరేటి వెంకన్న, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, గాయని మధుప్రియ, కోమలి సిస్టర్స్‌తోపాటు ఎంతో మంది కళాకారులను బనగానపల్లె ప్రజలకు పరిచయం చేసిన ఘనత అరుణభారతికే దక్కుతుందన్నారు. రాష్ట్ర అవార్డు గ్రహీత, కళంకారి చిత్రకారుడు టంగుటూరు గ్రామానికి చెందిన శివప్రసాదరెడ్డిని, రంగస్థల నటులు నందవరం గ్రామానికి చెందిన శివనాగిరెడ్డి సేవలను గుర్తించి అరుణభారతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కరోనా కారణంగా, ఎన్నికలు రావడం వల్ల గత కొన్నేళ్లుగా అరుణభారతి కార్యక్రమాలకు ఆటంకం కలిగిందన్నారు. భవిష్యత్తులో అరుణభారతి ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు చేపట్టి కవులు, కళాకారులకు పెద్దపీట వేసేందుకు కృషి చేస్తామని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. జితేంద్ర మిమిక్రీ ప్రదర్శన, షేక్ కరీముల్లా బృందం నిర్వహించిన భరతనాట్యం, కూచిపూడి, జానపద నాట్యప్రదర్శనలు ఆహుతులందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామశేషయ్య, బాలరామయ్య, భరతుడు, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి స్ఫూర్తితో ఊరిబడి కోసం ఉద్యమిస్తాం



**నందికొట్కూరు, మే 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఊరిబడిని కాపాడుకునేందుకు రామిరెడ్డి స్ఫూర్తితో ఉద్యమిస్తామని యు.టి.ఎఫ్. నంద్యాల జిల్లా ఉటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం స్తానిక సంతపేట ప్రాథమిక పాఠశాల వద్ద యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముర్తుజావలి అధ్యక్షతన దాచూరు రామిరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ భాధ్యతల నుండి క్రమక్రమంగా తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడుతామని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని పరిష్కారిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయకపోగా విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయన్నాయని వారు ఆరోపించారు. గత ప్రభుత్వం 117 జీవోను ప్రవేశ పెట్టి విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 117జీవోను రద్దు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు వెంటనే 117 జీవోను రద్దు చేయాలని వారు కోరారు. ఊరి బడి లేకపోతే పేద బడుగు బలహీనవర్గాల వారికి విద్య దూరం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వం పెద్దలు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించచక పోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాలకుల అధికారుల వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సి వస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నందికొట్కూరు డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, వాసు, తిరుమలయ్య, శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు, వాచ్‌మెన్‌లకు పదోన్నతులు కల్పించాలి



**కర్నూలు హాస్పిటల్, మే 2, ప్రభాతవార్తః** అటెండర్, జూనియర్ అసిస్టెంట్ మొదలైన పోస్టులను భర్తీ చేసేటప్పుడు ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు, వాచ్‌మెన్‌లకు వారి విద్యార్హతను బట్టి పదోన్నతి కల్పించి, వారి స్థానంలో ఏర్పడ్డ ఖాళీ పోస్టులను కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు భర్తీచేస్తే ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు, వాచ్‌మెన్‌లకు న్యాయం జరుగుతుందని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అకాల మరణం చెందితే కారుణ్య నియామకం కింద వారసులకు నేరుగా అటెండర్, జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగాలు ఇస్తున్నారు. దీని వల్ల ఎన్నో సంవత్సరాల నుండి ఉన్నతస్థాయి విద్యార్హత ఉన్నప్పటికి ఎలాంటి పదోన్నతి పొందకుండా ఎందరో కిందిస్థాయి ఉద్యోగులు అన్యాయానికి గురవుతున్నారు. ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు, స్ట్రాక్చర్ బేరర్ పోస్టులు ఖాళీలున్నప్పటికి వాటిని భర్తీచేయకుండా కారుణ్య నియామకం కింద నేరుగా అటెండరు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీచేస్తున్నారన్నారు. కావునా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు, వాచ్‌మెన్‌లకు పదోన్నతులు కల్పించాలని సూపరింటెండెంట్ దృష్టికి తీసుకోస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాఖ అధ్యక్షుడు ఎన్ బాలస్వామి నాయక్, శాఖ కార్యదర్శి ఎస్ ఖాజా మోహిద్దీన్‌లు పాల్గొన్నారు.

## కొణిదేలలో వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

**నందికొట్కూరు, మే 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొంగర నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరామచంద్రమూర్తి ప్రారంభించారు. శుక్రవారం ఫిజికల్ డైరెక్టర్ స్వామిదాస్ రవికుమార్ పర్యవేక్షణలో పగిద్యాల స్టేడియం కోచ్ విక్రమ్ శిక్షణా తరగతులు నిర్వహించడం హర్షణీయమని దీంతో విద్యార్థులు క్రీడలలో బాగా రాణించగలరని వారు తెలిపారు, విద్యార్థులు సెల్ ఫోన్ వలన సమయం వృధా చేయకుండా నెల రోజుల పాటు జరిగే ఈ క్రీడా శిక్షణలో అందరూ పాల్గొనాలని దీంతో మానసిక, శారీరక ఆరోగ్యం కోసం క్రీడలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థులకు చదువుతు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే అవసరమని దీని వలన రిజర్వేషన్లు ఉంటాయని అంతే కాక భవిషత్తులో పోలీసు ఆర్మీ లాంటి ఉద్యోగం పొందేందుకు ఇవి దోహద పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు ఏసురత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల గోడపత్రికలు విడుదల



**బేతంచెర్ల, మే2, ప్రభాతవార్త:** ఈనెల 15 నుండి 18వ తేది వరకు తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి నాగరాముడు, మండల సీపీఐ కార్యదర్శి యన్నా భార్గవ్‌లు కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ మహాసభల్లో దేశంలోని 29 రాష్ట్రాల నుండి ఏఐవైఎఫ్ ప్రతినిధులు పాల్గొంటారని యువతీ యువకులు ఈ మహాసభలకు హాజరై యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు రవి, యల్ల కృష్ణ, మధు, ప్రదీప్, సాయి, విశ్వంత్, నాగరాజు, రవితేజ, బాలరాజు, సుధా, ఆజామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శివరామిరెడ్డి



**కొలిమిగుండ్ల, మే2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శుక్రవారం మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి చేతుల మీదుగా పింఛన్ పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళితే కోటపాడు గ్రామానికి చెందిన పింఛన్‌దారుడు మాల నెగడి చిన్న లక్ష్మన్న మార్చి నెలలో చనిపోయినందున కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రకటించిన స్పౌజ్ పింఛన్ స్కీమ్ ద్వారా ఆయన భార్య మాల నెగడి దేవకర్ణమ్మకు మే నెల నుండి రూ.4వేలు పింఛన్ మంజూరు చేయడమైంది. అందుకు సంబంధించిన డబ్బులను శుక్రవారం పంపిణీ చేసినట్లు శివరామిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని మనందరం కలిసి గెలిపించుకున్న సంకీర్ణ ప్రభుత్వామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎన్.చౌడయ్య, అమరావతి, గ్రామ పంచాయతీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి



**ఆస్పరి, మే 2, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు సహాకరించాలని ఎంపిడివో గీతావాణిఇ తెలిపారు. ఈ నెల 2వ తేదీ నుండి వ్చే నెల 1వ తేదీ వరకు జిఎంఎస్కెయు ఆధ్వర్యంలో కిషోర్ విఇకాస్ సమ్మర్ క్యాంప్ కార క్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్తానిక అంగన్వాడీ కేంద్రం 2లో 18సంవత్సరాల కిషోర్ బాలికలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపిడివో మాట్లోడుతు బాల వివాహాల వలన జరిగే నష్టాలను సమస్యలు వివరించారు. అనంతరం పోష్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, జిఎంఎస్కె కవిత, మమత, పద్మా, అంగన్వాడీ కార్యకర్తలు, విశ్వకుమారి, రాధమ్మ, నాగేంద్రమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు అమలు చేయాలి




**కర్నూలు హాస్పిటల్, మే 2, ప్రభాతవార్తః** తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలకు పనిచేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు తెలిపారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయిస్‌యూనియన్ రాష్ట్ర సలహాదారుడు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలకు పనిచేస్తున్న డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద అందోళన నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు రంగస్వామి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు మాట్డాఉతూ ఏడు సంవత్సరాలుగా తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలకు పనిచేస్తున్న డ్రైవర్లకు రూ.8800లు వేతనాలు మాత్రమే చెల్లిస్తున్నారని యజామాన్య వాటగా చెలించాల్సిన పిఎఫ్ డబ్బులు ఉద్యోగుల వద్ద నుండే వసూలు చేస్తున్నారన్నారు. పీఎఫ్ డబ్బులు యాజమాన్యంచెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వీక్లి అఫ్‌లు, పండుగ సెలవు దినాలు జాతీయ సెలవులు ఏమి అమలుచేయడం లేదని సెలవులు అములయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ యూనియన్ కార్యదర్శి లోకేష్ ట్రెజరర్ నరేంద్రారెడ్డి, అటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. ధర్నా అనంతరం డిఆర్వోకు వినతిపత్రం అందజేశారు.

## వెల్దుర్తిలో డబుల్ కొళాయిలతో సమస్యలు

**వెల్దుర్తి, మే2, ప్రభాతవార్త**

వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో ఒకే ఇంటికి రెండేసి కొళాయిలు ఉన్నాయని కాలనీవాసులు ఇది వరకే మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు. దీంతో అదే కాలనీలోని కొందరికి త్రాగునీరు రాకపోవడంతో నీళ్ల వదిలిన ఇతర కాలనీలకు బిందెలు తీసుకొని ఇంట్లోని వారంతా వెళ్లాల్సి వస్తుందని మహిళలు పేర్కొన్నారు. పట్టణంలోని పలువార్డులలో 5నుంచి 6 రోజులకు ఒకసారి కొళాయిలకు నీళ్ల వస్తున్నాయని ప్రజలు తెలిపారు. ఇక మరికొన్నిచోట్ల పబ్లిక్ కొళాయిలకు ట్యాప్‌లు లేక పారిపోతూ త్రాగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ వృధా అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కిశోర బాలికలకు అవగాహన



**వెల్దుర్తి, మే2, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని 1వ సచివాలయంలో కిషోర వికాసం అనే బాలికల కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మే2 నుంచి జూన్10వరకు ఉంటుందని సూపర్‌వైజర్ సరస్వతి అన్నారు. ఈ కార్యక్రమం వెల్దుర్తి మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రారంభించామన్నారు. వేసవి కాలంలో బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అందించాల్సిన విటమిన్‌లు, పోషకాహారాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, ఎంఎస్‌కె సుహాసిని, ఆరోగ్యసిబ్బంది రంగవల్లి, ఆశా వర్కర్ హాసిని, గీత, అలివేలు, చంద్రమ్మ, అంగన్‌వాడీ టీచర్లు ఈదమ్మ, వరలక్ష్మి, రేణుక, విజయకుమారి, హెబ్సిబా, షమిన, రామలక్ష్మి, సరస్వతి, షబాన, సుజాత, జ్యోతి, మాబున్ని తదితరులు పాల్గొన్నారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో ప్రశాంతంగా ముగిసిన వేలాలు



**బనగానపల్లెరూరల్, మే2, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో దేవాదాయ పర్యవేక్షణ అధికారి హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన భూముల బహిరంగ కౌలు వేలంలో రూ.1,0,3000ల ఆదాయం వచ్చిందని మరియు కొన్ని సర్వే నంబర్లల్లో గల పొలాల కౌలు వేలం వాయిదా పడినట్లు ఆలయ ఈవో కామేశ్వరమ్మ శుక్రవారం తెలిపారు. అదే విధంగా తలనీలాలు, చెప్పుల స్టాండ్‌కు సంబంధించిన వేలంపాట నందు పాటదారులు ఎవరు రానందున వేలంపాట వాయిదాపడినట్లు ఆమె తెలిపారు. తదుపరి వేలంపాట మే 7వ తేది జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయాల పర్యవేక్షణ అధికారి హరిచంద్రారెడ్డి, ఆలయ ఈవో కామేశ్వరమ్మ, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి ఎండలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా నోడల్ అధికారి డాక్టర్.రఘు**



**వెల్దుర్తి, మే2, ప్రభాతవార్త**

వేసవి ఎండలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్.రఘు అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి పిహెచ్‌సి పరిధిలో గల బింగిదొడ్డి గ్రామంలో శుక్రవారం నిర్వహిస్తున్న సంచార చికిత్స కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్.రఘు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నాయని రోజురోజుకు ఉష్ణోగ్రత పెరుగుతుందన్నారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. బిపి. షుగర్, థైరాయిడ్ సమస్యలు ఉన్న వారు తప్పకుండా మందులు వేసుకోవాలన్నారు. చిన్నారులు. వృద్దులు, బాలింతలు, గర్భిణీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆరోగ్యకేంద్రాల్లో సిద్దంగా ఉన్నాయన్నారు. ఈ ప్యాకెట్లను ప్రజలకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్.శ్రీధర్‌రెడ్డి, పిహెచ్‌సి వైద్యులు భాగ్యలక్ష్మి, ఆరోగ్యకార్యకర్త మహేశ్వరి, ఆశా కార్యకర్తలు, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా గురుస్వామి

**వెల్దుర్తి, మే2, ప్రభాతవార్త**

వెల్దుర్తి గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా గురుస్వామి శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఆయన కార్యాలయంలోకి రాగానే సిబ్బంది ఆయనను పరిచయం చేసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనాథ్ డోన్ మండలం దొరపల్లి పంచాయతీకి పదోన్నతిపై బదిలీ అయ్యారు. దీంతో గోవర్ధనగిరి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గురుస్వామిని డిపిఓ భాస్కర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ వెల్దుర్తి గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి గురుస్వామి మాట్లాడుతూ వెల్దుర్తి పట్టణ ప్రజల సమస్యలను తెలుసుకొని గ్రామపంచాయతీ నిబంధనల మేరకు పరిష్కరిస్తామన్నారు. వేసవికాలంలో వచ్చు త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యంపై సిబ్బందితో ఆయన చర్చించారు.

## ప్రాచీన ఆధారాలను కాపాడుకోవాలి


**- జోలాపురంలో ఆదిమానవుల కాలం నాటి బూడిద లభ్యం పై అధికారుల తనిఖీ**



**బనగానపల్లె, మే2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జోలాపురంలో లభ్యమైన ప్రాచీన ఆదిమానవుల కాలంనాటి బూడిద తవ్వకాల పై డోన్ ఆర్డీవో నరసింహులు, పురావస్తుశాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ ప్రాచీన ఆధారాలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరి మీద ఉందన్నారు. శుక్రవారం అక్రమంగా నిర్వహిస్తున్న మైనింగ్‌లో బయటపడిన ప్రాచీన కాలంనాటి బూడిదను మైనింగ్ శాఖ అధికారులు, పురావస్తుశాఖ అధికారులతో కలిసి ఆర్డీవో పరిశీలించడం జరిగింది. అనంతరం అక్రమ మైనింగ్‌కు పాల్పడినా చారిత్రాక ఆధారాలను నాశనం చేసేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు బూడిదను తరలించవద్దని గ్రామంలో దండోరా వేయించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూగర్భ గనులశాఖ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్, టెక్నికల్ అసిస్టెంట్ పద్మ, పురావస్తుశాఖ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, డీఎల్‌పీవో శివారెడ్డి, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపిడివో వెంకటరమణ, పర్యాటకశాఖ అధికారులు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ చౌడేశ్వరిమాత విగ్రహ ప్రతిష్ఠ

**బనగానపల్లె, మే2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని యాగంటిపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయం నందు అమ్మవారి విగ్రహ, ధ్వజ, శిఖ, కలశనాభి, శిలా ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా నిర్వహించిన శ్రీ చౌడేశ్వరిమాత హోమం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వేలాది మంది భక్తులు ఈ మహోత్సవాన్ని తిలకించి తన్మయులయ్యారు. ఆయా కార్యక్రమాల్లో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, ఇతర నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# మారుమూల గ్రామం నుంచి బెంగళూరు విప్రో కంపెనీకి ఎంపిక

**- ఆదర్శపాఠశాల రుద్రవరం టు విప్రో కంపెనీ**

**- ఆదర్శపాఠశాల రుద్రవరం విద్యార్థుల ప్రతిభకు ఇది రుజువు**

**ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు**




**రుద్రవరం, మే 2, ప్రభాతవార్త**
మంచి ఫౌండేషన్‌తో ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా రుద్రవరం ఆదర్శపాఠశాలలో విద్యాబోధన సాగుతున్నది. జిల్లాలో ఒక సుస్థిర స్థానాన్ని కైవసం చేసుకున్న రుద్రవరం ఆదర్శపాఠశాల, కళాశాల. విప్రో ప్లేస్‌మెంట్‌లో ఘనవిజయం సాధించిన చందు, చందనను ప్రిన్సిపాల్, అధ్యాపకబృందం అభినందిస్తున్నారు. భవిష్యత్ బలంగా ఉండాలటే ఆ దిశగా అడుగులు వేస్తున్నారు పాఠశాల, కళాశాల విద్యార్థులు, పూర్వవిద్యార్థులైన చందు, చందన విప్రో ఉద్యోగులైన వేళ వారి విజయగాథ.

రుద్రవరం ఆదర్శపాఠశాల నందు చందు, చందనలు ఆరవతరగతి నుంచి 10వ తరగతి వరకు చదివి ఐఐఐటిలో సీటు సాధించి అక్కడ ప్రతిభ కనబరచి విప్రోకంపెనీకి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు తెలిపారు. చందు, చందన తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని, వారికి సంగెపునాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత పూజనీయంగా భావించే వ్యక్తి గురువు. ఆచార్యదేవోభవ అంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కీర్తిస్తాం. నిజం చెప్పుకోవాలంటే మన తల్లిదండ్రుల కంటె గురువులకే మన గురించి ఎక్కువ తెలుసు అనడంలో ఎలాంటి సందేహం లేదు. మన తెలివితేటలు, ఆలోచనల గురించి వారికి పూర్తిగా తెలుసు. నీకు ఈ సబ్జెక్టుపై మంచి పట్టుంది. నువ్వు ఫలానా కోర్సు చేయి నీ భవిష్యత్తు బాగుంటుంది అని వారే విద్యార్థులకు సూచిస్తుంటారు. మనల్ని మంచి దారిలో నడిపించే విషయంలో మాత్రం చాలా కఠినంగా ఉంటారు. ఎప్పుడైనా చదువుమీద శ్రద్ధ తగ్గినట్లు అనిపించినా, మనసు ప్రక్కదారిపట్టినా గుర్తించి దండిస్తారు. అలా దండించైనా సరే మళ్లీ మనల్ని సరైన దారిలో పెట్టడానికి ప్రయత్నిస్తారు. అందుకే గురువును మించిన దైవం లేదని అంటారు. నిజం చెప్పాలంటే మనల్ని అత్యున్నత స్థానంలో చూడాలని ఉపాధ్యాయుడు కోరుకుంటారు. తన శిష్యుడు సాధించిన విజయాన్ని తన విజయంగా భావించి గర్వంతో ఉప్పొంగిపోతారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆదర్శపాఠశాల 2013లో స్థాపించినప్పటి నుంచి నేటివరకు తమ పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం చాలా మంది ప్రముఖ బహుళ జాతి సంస్థలు నిర్వహించే ప్రాంగణ ఎంపికల్లో తమ ప్రతిభకనబరచి ఉద్యోగాలను సాధిస్తూ, రుద్రవరం ఆదర్శ పాఠశాల, కళాశాల కీర్తిని రాష్ట్రమంతా వ్యాప్తిచేందేలా కృషి చేస్తున్నారరన్నారు. తమ పాఠశాల, కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు కనీసం ఒక కంపెనీలో ఉద్యోగాన్ని సాధించాలనే సంకల్పం బలం. తాను, తన ఉపాధ్యాయ బృందం పనిచేస్తూ ఉన్నదని అన్నారు. తాము చేస్తున్న కృషికి ఈ రోజు మా విద్యార్థులు సాధించిన అద్భుత ఫలితాలు నిదర్శనగా నిలుస్తాయని అన్నారు. గతంలో కూడ తమ పాఠశాలలకు చెందిన 5మంది విద్యార్థులు వివిధ కళాశాలల్లో ఎంబిబిఎస్ చదువుతున్నారన్నారు. తల్లిదండ్రులు అందరుకూడ ఎంతో సహకారాన్ని అందిస్తున్నారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఏదో ఒకటి సాధించేలా వారికి కావలసిన నైపుణ్యాలను అందిస్తూ, వారిని విశ్వవిజేతలుగా నిలపడంలో నిరంతర కృషి చేసిన ఉపాధ్యాయబృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, తల్లిదండ్రులు, పురప్రముఖులు విప్రోకు ఎంపికైన వారినిఅభినందించారు.





## కార్మీకులు కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలి



**నందికొట్కూరు,మే 4,ప్రభాతవార్త:** హాక్కుల సాధనకై కార్మీకులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిఎం.నాగేశ్వర్‌రావు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో బెస్తరాజు అధ్యక్షతన 139వ మేడే దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ర్యాలీ నిర్వహించి అనంతరం పార్టీ నాయకులు ఎర్రజెండా ఆవిష్కరణ చేశారు. ఈ సంధర్భంగా నాయకులు నాగేశ్వర్‌రావు, టి.గోపాలకృష్ణ మాట్లాడుతు కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్న చైనా,వియత్నా, ఉత్తర కొరియా,క్యూబా తదితర దేశాల్లో భారతదేశం కన్న స్వతంత్రం వెనుక వచ్చినప్పటికి అభివృద్ధిలో ముందు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం నాయకులు నాగన్న,లక్ష్మన్న, చంద్రశేఖర్, స్వాములు, కొంగర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 1955 చట్టము పరిధి ప్రకారమే ఎరువులు, విత్తనాలు వ్యాపారము చేయాలి



**కోవెలకుంట్ల, మే 2,ప్రభాతవార్త**
బారత దేశ వ్యవసాయ 1955 చట్టము పరిదిని అనుసరించి మాత్రమే ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారికి మందుల వ్యాపారము చేయాలని జిల్లా వ్యవసాయ అదికారి మురళీకృష్ణ చెప్పారు. శుక్ర వారము స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి హాలునందు కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్ ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారిక మందుల డీలర్ల సమావేశము ఎడిఎ సుదాకరు అద్యక్షతన సమావేశము నిర్వహించారు. ఈసందర్భముగా జేడిఎ మాట్లాడుతూ వ్యవసాయ చట్టము 1955 పరిదిని అనుసరించి మీరు వ్యాపారులు చేయాలని చెప్పారు. అలాగే అదారిత కంపెనీకు చెందిన వాటినే రైతులకు విక్రయించాలని చెప్పారు. అలాగే రైతులకు తప్పని సరిగా సరకు కొన్న వెంటనే సంతకముతో కూడిన బిల్లులు అందించాలని ప్పారు. డీలర్లు తమ వద్ద ఉన్న స్టాకు వివరాలనుబోర్డు మీద ఉంచాలని నిల్వల గరిష్ట ధర నమోదు చేయాలన్నారు. మీకు సంబందించిన లైసన్సును షాపుల మందు డిస్ప్లే చేయాలన్నారు. బిటి పత్తిధరలు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మలాని సొంత ధరలకు అమ్మరాదని చెప్పారు. ప్రభుత్వం నిబందనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈకార్యక్రమంలో అరుమండలాల ఎఓలు డీలర్లు పాల్గొన్నారు.



## రైతులుభూసార పరీక్షలననుసరించి ఎరువులు వాడినట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చు



**పాములపాడు (రూరల్), మే 2, ప్రభాతవార్త:**
రైతులు భూసార పరీక్షలననుసరించి ఎరువులు వాడినట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏవో హేమలత తెలిపారు. శుక్రవారం పాములపాడు మండలంలోని కంబాలపల్లె గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఫణిశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టినమూన సేకరణ విధానం గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా హేమలత మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా భూమిలోని కర్బనం, ఉదజని సూచిక ప్రధాన పోషకాలను నత్రజని, బాస్వరం, పోటాష్ ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవచ్చన్నారు. భూసార పరీక్షల ద్వారా సూక్ష్మదాతువులైన జింకు, ఇనుము, బోరాన్, కాపర్ మ్యాంగనీస్, మెగ్నిషియం ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకునే అవకాశం ఉందన్నారు. వాటిని అనుసరించి రైతులు ఎరువులను వాడుకున్నట్లయితే సూక్ష్మదాతువుల లోపాలను అధిగమించి అధిగదిగుబడి పొందవచ్చన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి దుర్గాచరణ్, వ్యవసాయ సహాయకులు గాయత్రి, చాంద్‌బాషా, రైతులు పాల్గొన్నారు.

## చిన్నకంబలూరులో బాల్యవివాహాలు -చట్టాలపై అవగాహన




**రుద్రవరం, మే 2, ప్రభాతవార్త :** మబండలంలోని చిన్నకంబలూరు గ్రామ మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో కిషోరవికాసం, వేసవి, సెలవుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. కిషోరబాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం, లక్ష్యాలు నిర్ధారించుకోవడం, ఆరోగ్యం-పోషకాహారం, చదువు, బాల్యవివాహాలు-చట్టాలు, పిల్లల హక్కుల గురించి, కిషోరబాలికలకు, తల్లులకు తెలియజేశారు. అనంతరం వారు అన్నిఅంశాలకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో కిశోర వికాసం గ్రామ కమిటీ సభ్యులు, ఎఎన్ఎం చంద్రకుమారి, ఆశవర్కరు కృపావతి, అంగన్‌వాడీ టీచర్లు పద్మావతి, షాహినూర్, పొదుపు విఓఎ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవితానికి ఆధ్యాత్మికత ఎంతో అవసరం

**- దైవ ప్రసంగీకులు తిమోతి**

**ఆదోనిలీగల్, మే02(ప్రభాతవార్త);**




నేటి సమాజంలో మానవ మనుగడ కొనసాగాలంటే ప్రతిఒక్కరికీ ఆధ్యాత్మికత చాలా అవసరమని పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీలో ఉన్న సియోను మందిర పాస్టర్ తిమోతీ అన్నారు. వేసవి సెలవుల్లో భాగంగా డివిజన్‌లోని యువతీ, యువకులకు, పెద్దలకు వీబీఎస్ తరగతులను నిర్వహించారు. ఐదవ రోజులో భాగంగా ఏర్పాటు చేసిన విరామ బైబిల్ తరగతులను పురస్కరించుకుని మాట్లాడారు. భక్తితో పాటు భక్తి కూడా ఎంతో అవసరమన్నారు. మానవాళి పాప విముక్తి కోసం క్రీస్తు ఎన్నో శ్రమలు అనుభవించాడని, ఆయన బాటలో ప్రతిఒక్కరూ పయనిస్తూ ఆధ్యాత్మికత జీవితంతో జీవించాలని సూచించారు. హాజరైన వారికి ఆటలు పాటలతో పాటు దైవభక్తిని గురించి వివరించారు. పరలోక రాజ్యంలో మనం స్థానం సంపాదించుకోవాలంటే దేవుని యెడల భక్తి విశ్వాసంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలు వేగవంతం చేయండి



**చాగలమ ర్రి, మే 2, ప్రభాతవార్త**
ప్రభుత్వ లే అవుట్లలో గృహనిర్మాణాలు వేగవంతం చేసి ఈనెల చివరికల్లా పూర్తయ్యేలా కృషి చేయాలని బిసి సంక్షేమ అధికారి, మండల ప్రత్యేకాధికారి ఓబులేసు కోరారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో హౌసింగ్, ఇంజనీరింగ్ సహాయకులతో ఆయన శుక్రవారం సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన కూలూరురస్తాలోని లే అవుట్లలో గృహనిర్మాణాలను పరిశీలించి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహనిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఎస్‌సి, బిసిలకు రూ.50వేలు, ఎస్‌టిలకు రూ.75వేలు, చెంచులకు రూ.లక్ష అదనపు సాయం మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమలో హౌసింగ్ ఎఇ నరసింహారావు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ ఓబులేసు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహార్షి అన్ని యుగాల్లో పూజనీయుడు



**తుగ్గలి,మే 2,ప్రభాతవార్త:**
వాల్మీకి మహార్షి అన్ని యుగాల్లో పూజనీయుడని రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ అన్నారు. శుక్రవారం మదనంతపురం గ్రామంలో వాల్మీకి మహార్షి విగ్రహాన్ని వేదమంత్రోచ్చరణ నడుమ శాస్రోక్తంగా ప్రతిష్టించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతు శ్రీరాముని చరిత్ర ప్రపంచానికి పరిచయం చేసిన వాల్మీకి మహార్షి అన్ని యుగాల్లో పూజనీయుడని, చెడు నుంచి మంచిఇకి మారి మహార్షి అయ్యారని కొనియాడారు.. ప్రతి ఒక్కరు ఆయను స్పూర్తిగా సమాజంలో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ గుంతాదేవి, గుంత రఘు, నాగేష్, శ్రీను, ధనుంజయ, హానుమంతు, సంజీవ వాల్మీకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది,

## కార్మికులు హక్కులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి

**- న్యాయవాది సుబ్బన్న**

**ఆదోనిలీగల్, మే02(ప్రభాతవార్త);** యావ్‌ప్రపంచంలో జీవిస్తున్న కార్మికలు తమ హక్కులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదులు సుబ్బన్న సూచించారు. మే డే వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రధాన రోడ్డులోని నెహ్రూ పార్కులో కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్మిక సంక్షేమ పథకాలను ప్రతి కార్మికుడు తమ బాధ్యతగా, ఒక హక్కుగా భావించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మిక చట్టాలను గురించి వివరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను ప్రతి కార్మికుడు ఉపయోగించుకున్నప్పుడే వారి జీవితానికి అర్థం పరమార్థం ఉంటుందన్నారు. కార్మికులు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. కార్మికుల శ్రమ మరువలేనిదన్నారు. చెమటోడ్చి, కష్టపడి జీవనం సాగిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని, వారికి తగిని న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయసేవా సంస్థ ప్యాల్‌న్యాయవాదిులు తదితరులు పాల్గొన్నారు.




## అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి.



**ఎమ్మిగనూరు రూరల్ మే 2 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు మండలం ఐ కొండ దగ్గర ఉన్న అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని హైందవ శక్తి , విశ్వహిందూ పరిషత్ నాయకులు ఎస్పి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం మండలంలోని హై కొండ దగ్గర ఉన్న అభయ ఆంజనేయస్వామి విగ్రహం ధ్వంసం చేస్తుండగా చుట్టుపక్కల ఉన్న పంట పొలాల రైతులు గమనించి పోలీసులు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని ఒకరిని పట్టుకున్నారు మరొకరు పరార్ లో ఉన్నారో వాళ్ళ పేర్లు షబ్బీర్, మహమ్మద్ గుర్తించారు. హైందవ శక్తి, విశ్వహిందూ పరిషత్ నాయకులు పోలీస్ స్టేషన్ చేరుకొని జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఎస్ శ్రీనివాసులు హైందవ శక్తి నాయకులతో మాట్లాడి సర్ది చెప్పి పంపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైందవ శక్తి , విశ్వ హిందూ పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

**- జనసేన పార్టీ ఇన్‌చార్జి వెంకప్ప**

**- తెర్నేకల్ పీహెచ్‌సీ ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ**



**దేవనకొండ, మే02, ప్రభాతవార్త;** ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి తెర్నేకల్ వెంకప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో రూ.2 కోట్ల వ్యయంతో నిరి ్మంచనున్న 30 పడకల నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవనకొండ మండలంలో ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం, గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో అధ్వానంగా ఉన్న బేతపల్లి, పుల్లాపురం రహదారుల అభివృద్ధికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. నిధులు మంజూరైన వెంటనే ఆ రహదారుల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా ఆలూరు నియోజకవర్గంలోని ఎల్లార్థి దర్గా, చిప్పగిరి చారిత్రాత్మక దేవాలయాల టూరిజం, తెర్నేకల్ గ్రామంలో ముత్తుకూరు గౌడప్ప టూరిజం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాల ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ శివరుద్ర, ఏఈ శ్వేత, వైద్యాధికారులు అరుణజ్యోతి, వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు చిన్నవెంకప్ప, చిన్న రాముడు, నగేష్‌నాయుడు, తిమ్మప్ప, జనసేన నాయకులు బడేసాబ్,బంగి చంటి, నందు, ఆంటోనీ, సీపీఎం నాయకులు బజారి, పరమేష్, పరాక్రమరాముడు, గ్రామపెద్దలు వెంకటరాముడు, చందమామ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## 7న వాసవీ మాత జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

**- గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదన్‌గుప్తా**



**గడివేముల, మే02, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన గడివేములలోని అమ్మవారి శాలలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈనెల 7వ తేదీన వైశాఖ శుద్ధ దశమినాడు శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బి.మధుసూదన్‌గుప్తా పిలుపునిచ్చారు. శుక్రవారంనాడు గడివేముల ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులతో సమావేశమై జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల గురించి మరియు పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బి.మధుసూదన్‌గుప్తా మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన అమ్మవారి జయంతి సందర్భంగా శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు అర్చనలతో విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం మహామంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆర్యవైశ్య సోదర సోదరీమణులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదోని క్షతగాత్రులకు.. మెరుగైన వైద్య సేవలు అందించిన డాక్టర్ రాయుడు

- : రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులకు మానవత్వం చాటుకున్న ముగ్గురు యువకులు
- : ప్రాణాలు కాపాడే విషయంలో ఉన్నత సేవలు అందించిన ఆత్మకూరు సిఐ రాము ఎస్సై వెంకటనారాయణ రెడ్డి





**ఆత్మకూరు మే 2 ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన 23 మంది శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దైవ దర్శనాన్ని పూర్తిచేసుకుని తిరుగు ప్రయాణంలో ఆత్మకూరు మండల పరిధిలోని సంజీవ నగర్ తాండ సమీపంలోని సిద్దాపురం చెరువు కట్ట దగ్గర బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో అక్కడికక్కడే నలుగురు మృతి చెందగా మరో 19 మందికి వైద్య సేవలు అందించేందుకు ఆత్మకూరు అర్బన్ సీఐ రాము ఎస్సై వెంకటనారాయణరెడ్డి లు క్షతగాత్రులను పోలీసు వాహనాలు మరియు 108 వాహనాలు ప్రైవేటు ఆటోలలో తరలించి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో సూపరిడెంట్ డాక్టర్ రాయుడు ఆధ్వర్యంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించారు వీరితోపాటు పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది ప్రాతకోట భాస్కర్, వెంకటాపురం గ్రామానికి చెందిన మేకల సుధాకర్, తుమ్మలూరు గ్రామానికి చెందిన డప్పు వెంకటేశ్వర్లు మానవత్వం చాటుకొని క్షతగాత్రులకు దగ్గర ఉండి మంచినీళ్లు గాయాలైన వారికి మనోధైర్యం కల్పిస్తూ రక్తం మరకలు తుడుస్తూ వారికి వైద్య సేవలు అందించే విధంగా ముందుకు వచ్చారు వీరితోపాటు ప్రభుత్వ వైద్యశాలలో వైద్య అధికారులు షౌకత్ అలీ ఖాన్, డాక్టర్ ప్రసన్నలక్ష్మిలు, మహిళలకు చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించారు ప్రాణాలు పోయే సమయంలో ప్రాణాలు పోసే వారిని దేవునితో సమానం అంటారు అలాంటి సేవలో ఆత్మకూరు అర్బన్ సీఐ రాము, తమ మానవత్వంతో క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు పోలీస్ శాఖ కృషి చేసింది వీరు చేసిన సేవలకు దానికి చెందిన పలువురు ప్రశంసలు కురిపించారు

# టైలరింగ్-శిక్షణను సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టరు




**నంద్యాల, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి**

బిసి కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని బిసి కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు రాజకుమారి శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతూ ప్రాథమిక టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలందరు చక్కగా సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలన్నారు. మహిళా సాధికారకత క్రింద ప్రాథమిక టైలరింగ్ శిక్షణ ఇచ్చేందుకు బిసి, ఈబిసి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రీయ, కాపు మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 500మంది లబ్దిదారులకు శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రతి అభ్యర్థికి ఒక దర్జీ మోడల్ కుట్టుమిషన్ పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 3,441మందికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యాని న్ని నిర్దేశించిందన్నారు. ఈ నేపథ్యంలో 11,105 మంది బిసిలు, 96మంది కమ్మ, 691మందిరెడ్డి, 971మంది కాపు(బలిజ), 344మంది ఈబిసిలు, 3308మంది ఆర్యవైశ్య, 34మంది బ్రాహ్మణ, ఒకరు క్షత్రీయకులానికి చెందిన వారు టైలరింగ్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 25టైలరింగ్ శిక్షణ కేంద్రాలు ప్రారంభమయ్యాయని కలెక్టరు తెలిపారు. అన్ని కేంద్రాలలో మొత్తం 2827 మంది మహిళలు టైలరింగ్ శిక్షణ తరగతులకు హాజరవుతున్నార న్నారు. ఇందులో 2,381 మంది బిసిలు, 5మంది కమ్మ, 104మంది రెడ్డి, 150మంది కాపు, 122మంది ఈబిసిలు, 8మంది ఆర్యవైశ్య, 6మంది బ్రాహ్మణ, ఒకరు క్షత్రీయ కులాల వారు ఉన్నట్లు కలెక్టరు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలందరు స్వయం ఉపాధితో జీవనప్రమాణాలు పెంపొందించుకోవాలని కలెక్టరు సూచించారు.

# పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి జ్యోష్న



**పత్తికొండ,మే 2,ప్రభాతవార్త:**

పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జిగా జో్యష్న శుక్రవారం భాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వై.మధుబాబు జడ్జిని మర్దా పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార క్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తా

- : ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేల్పుల సుమిత్ర కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా మంజూరు
- : శ్రీపతిరావుపేట మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి బీమా డబ్బులు అందజేత శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**ఆత్మకూరు మే 02, ప్రభాతవార్త:**

శ్రీశైలం నియోజకవర్గం లో టిడిపి పార్టీ కోసం కష్టపడి కార్యకర్తకు అండగా నిలుస్తానని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు శుక్రవారం ఆత్మకూరు పట్టణ చివరలోని ఓ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన వేల్పుల సుమిత్ర అనే యువకుడు మృతి చెందిన విషయం తెలిసిందే మృతి చెందిన యువకుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్త కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ నాయకుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కార్యకర్తల సంక్షేమం కోసం రూ.100 రూపాయలతో సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా సదుపాయం కల్పించడంతో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేల్పుల సుమిత్ర అనే కార్యకర్త కుటుంబ సభ్యులను శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం వెన్నముక్కల పనిచేసే కార్యకర్తల కుటుంబాల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు కార్యకర్తల కుటుంబాల కోసం ప్రమాద బీమా పథకాన్ని మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు తెలుగుదేశం పార్టీ మరియు బుడ్డా కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు.అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేల్పుల సుమిత్ర అనే కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా రూ.5 లక్షల రూపాయలను చేతుల మీదుగా కార్యకర్త కుటుంబ సభ్యులకు అందజేశారు. శ్రీశైలం నియోజకవర్గం లో ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వ అమలు చేసే పథకాలు అందించి బీమా సౌకర్యం కలిగి ఉన్న ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించే విధంగా ముందు ఉంటానని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎం ఎ రషీద్ టిడిపి మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి,శ్రీశైల దేవస్థానం మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి,మహానంది రాజేంద్రనాథ్ రెడ్డి, వరదరాజ స్వామి ప్రాజెక్ట్ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, మరియు శ్రీపతిరావు పేట గ్రామ నాయకులు నాగార్జున యాదవ్,సుబ్బారెడ్డి,శంకర్ మరియు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మేనేజర్గా సుప్రాులత



**నందికొట్కూరు,మే 2,ప్రభాతవార్త:**

పట్టణ మున్సిపల్ కార్యాలయ మేనేజర్గా సుప్రాులత శుక్రవారం పదవి భాధ్యతలు చేపట్టారు. గతంలో నందికొట్కూరులో సీనియర్ అసిస్టెంట్గా పని చేస్తు ఎమ్మిగనూరుకు బదిలి అయ్యారు. అక్కడ పనిచేస్తున్న ఆమె మేనేజర్గా పదోన్నతి పొంది ఇక్కడికి బదిలిపై వచ్చారు. పదవ భాధ్యతలు తీసుకున్న ఆమె మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# వైభవంగా శ్రీ చౌడేశ్వరిదేవికి పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్, మే2, ప్రభాతవార్త:**

మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవిరాట్కు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు ఆలయ పూజారులు నిర్వహించారు. తదనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కామేశ్వరమ్మ, ఆలయ పూజలు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకును వేరే ప్రాంతానికి మార్చొద్దు..

**- బ్యాంకుకు తాళం వేసి నిరసన తెలియజేసిన తెర్నెకల్ గ్రామస్తులు**



**దేవనకొండ, మే02, ప్రభాతవార్త;**

మండలంలోని తెర్నెకల్ గ్రామంలో ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకును వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దని, గ్రామంలోనే ఉన్నచోటనే ఉండనివ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బ్యాంకుకు తాళాలు వేసి గ్రామస్తులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుతో పాటు మరికొన్ని ప్రాంతీయ బ్యాంకులు విలీనం కావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా స్థానిక బ్యాంకును మరోచోట ఏర్పాటు చేసేలా బ్యాంకు అధికారులు పూనుకున్నారని చెప్పారు. గ్రామంలో ఉన్న చోటునే బ్యాంకు ఉండాలని, వేరే ప్రాంతానికి తరలించవద్దని వారు బ్యాంకు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తాము ఎంచుకున్న మార్గాల్లో ఉన్నత స్థితికి ప్రతివిద్యార్థి చేరాలి



**కర్నూలు విద్య, మే 2, ప్రభాతవార్తః**

వర్సిటి వీడిన తరువాత తాము ఎంచుకున్న మార్గాల్లో ఉన్నతస్థితికి ప్రతి విద్యార్థి చేరాలని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు తెలిపారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలోని ఓపెన్ ఎయిర్ అడిటోరియంలో శుక్రవారం జరిగిన ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు ఉత్సవాలకు (ఫేర్ వెల్ డే) వీసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉన్నత విద్యను పూర్తిచేసుకొని బయటకు వెళ్తున్న విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు యూనివర్సిటికి కూడ మంచి పేరు తీసుకురావాలన్నారు. సరైన సంస్కారాన్ని సాధించినప్పుడే చదువుకున్న చదువుకు సార్థకత చేకూరుతుందని ఆ దిశగా విద్యార్థులంతా కృషిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. వివిధ పోటీ పరీక్షలకు హాజరవడం ద్వారా జీవితంలో వీలైనంత త్వరగా స్థిరపడాలని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. అనంతరం నిర్వహించిన వివిధ క్రీడాంశాలతో పాటు వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో వర్సిటి రెక్టార్ ఆచార్య ఎన్టికే నాయక్, రిజిస్ట్రార్ డాక్టర్ బి విజయ్కుమార్ నాయుడు, వర్సిటి సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సివి కృష్ణారెడ్డి, ఆచార్య పివి సుందరానంద్, డీన్ అఫ్ అకాడమిక్ అఫైర్స్ ఆచార్య ఆర్ భరత్కుమార్తో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ కిట్లను అందజేసిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, మే2, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె గ్రామంలోని యువతకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్బాక్సింగ్ చైర్పర్సన్ బీసీ ఇందిరారెడ్డి క్రికెట్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సెల్ఫోన్లకు అలవాటు కాకుండా, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా వివిధ రకాల క్రీడల్లో పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. బనగానపల్లెలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు అన్ని రకాల క్రీడలకు ప్రోత్సాహం అందించేందుకు బీసీ కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి స్థలాలు లేనివారు దరఖాస్తు చేసుకోవాలి



**ఆస్పరి,మే 2,ప్రభాతవార్త:** ఇంటి స్థలాలు లేని వారు గ్రామ సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని తహాసిల్దార్ రామేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతు మండల పరిధిలోని వివిధ గ్రమాలలో ప్రజలు ఇంటి స్థలాలు పట్టాలు లేని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు మంజూరు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని బీదవారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ లాంఛనాలతో ఏఆర్ కానిస్టేబుల్ అంత్యక్రియలు



**అవుకు, మే2, ప్రభాతవార్త:**

అవుకు మండలానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ(34) గత నెల ఏప్రిల్ 25వ తేదిన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. మృతుడు కృష్ణ ప్రస్తుతం నంద్యాల డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా మృతుడు కృష్ణకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఇంటా విషాదఛాయలు అలుముకున్నాయి. అంత క్రియల్లో అవుకు ఎస్ఐ రాజారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**వెలుగోడు, పాములపాడు (రూరల్), మే 2, ప్రభాతవార్తః**

పాములపాడు మద్దూరు మజరా గ్రామం పెంచికలపల్లె గ్రామానికి ఉపేంద్ర గౌడ్ (28) రోడ్డు ప్రమాదంలో మరణించాడు. స్థానికుల వివరాల మేరకు ఉపేంద్రగౌడ్ జూపాడుబంగ్లా మండలం తుడిచెర్ల గ్రామంలో వివాహం చేసుకున్నారు. ఈమధ్యనే తన భార్య డెలివరికావడంతో తుడిచెర్ల గ్రామానికి మోటార్ సైకిల్పై వెళ్తున్న క్రమంలో రేగడగుడూరు, వాడాల గ్రామాల మధ్య ఆటో బైక్ ఢీకొని ఉపేంద్రగౌడ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈసందర్భంగా వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అసంపూర్తిగా ఉన్న తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణాలను తక్షణమే చేపట్టాలి

**- నందమూరి తారకరామారావు ఆశయాన్ని నెరవేర్చాలి : బొజ్జాదశరథరామిరెడ్డి**




**నంద్యాల, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి**

తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణాలను, పంటకాలువల నిర్మాణాలను తక్షణమే పూర్తిచేసి రుద్రవరం, చాగలమర్రి మండలాల్లోని చెరువుల మరమ్మత్తులు చేపట్టి ఆయకట్టును సంరక్షించి ప్రజలకు తాగునీరు అందించాలని రాయలసీమ సాగునీటి సాధనసమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నంద్యాల జిల్లా రుద్రవరం రెవెన్యూ కార్యాలయం దగ్గర తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణాలను చేపట్టాలని కోరుతూ తెలుగుగంగ ఆయకట్టు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ 80వ దశకలో చేపట్టిన కరువుబండ ఉద్యమాన్ని గౌరవించి అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు రాయలసీమకు తాగు, సాగునీరు ఇస్తూ తెలుగుగంగ ప్రాజెక్టును ప్రారంభించారని గుర్తుచేశారు. శ్రీశైలం బ్యాక్వాటర్ను మద్రాసు త్రాగునీటికి తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా అందజేయడంతో పాటు 29టిఎంసిల కృష్ణాజలాలను కడప, కర్నూలు జిల్లాల్లో అనేక గ్రామాలకు తాగునీరు, 2.75లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారన్నారు. పెన్నా జలాలను వినియోగించి నెల్లూరు జిల్లాలో 2.5లక్షల ఎకరాల ఆయకట్టు, చిత్తూరు జిల్లాలో 0.5లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంలో భాగంగా తెలుగుగంగ చేపట్టారని తెలిపారు. తెలుగు ప్రాజెక్టుకు సంబంధించి శ్రీశైలం రిజర్వాయరు కనీసమట్టం 854 అడుగులు నిర్వహించలేకపోతున్నారన్నారు. వెలుగోడు రిజర్వాయరు నీటి నిలువలు సమర్థవంతంగా వినియోగించుకోవడానికి బైపాస్ కాలువ నిర్వాణం చేపట్టలేదన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో వరదనీరు ఉన్న సమయంలో వెలుగోడు రిజర్వాయరుపూర్తి స్థాయిలో నిలువచేసుకున్న నీటిని వినియోగించుకోకుండ శ్రీశైలం రిజర్వాయరులో 854 అడుగులు ఉన్నంత వరకు పంట కాలువలకు, బ్రహ్మాసాగర్కు కృష్ణాజలాలను బైపాస్ కెనాల్ ద్వారా చేపట్టాలన్నారు. ఈ నిర్మాణాలు పూర్తికానందున నేటివరకు వెలుగోడు రిజర్వాయరు నిర్మాణం పూర్తయిందనే రిపోర్టును జలవనరులశాఖ ప్రభుత్వానికి అందజేయలేదన్నారు. వెలుగోడు రిజర్వాయరు నుంచి బ్రహ్మసాగర్కు కృష్ణాజలాలను చేర్చే మద్రాసుకాలువ నిర్మాణాలను పూర్తి సామర్థ్యంతో చేపట్టకపోవడం, నిర్వహణ సక్రమంగా చేపట్టడం లేదన్నారు. డిస్ట్రిబ్యూటరీస్ కాలువలు, పంటకాలువల నిర్మాణం పూర్తి చేయకపోవడం, నిర్వహణను సక్రమంగా చేయడం లేదన్నారు. కాలువల ద్వారా ఆయకట్టుకు పారవలసిన నీటిని మోటార్ల ద్వారా ఎత్తిపోసుకోవలసిన పరిస్థితి ఉండటంతో ప్రతి పంటకాలంలో ఎకరాకు రూ.20వేల నుంచి 30వేలు అదనపు ఖర్చులు రైతులు చేయవలసి వస్తుందన్నారు. బ్రహ్మాసాగర్ ద్వారా 1.60లక్షల ఎకరాల ఆయకట్టుకు కడప జిల్లాలో నీరు అందవలసి ఉంటే 30వేల ఎకరాల ఆయకట్టుకు కూడ నీరందడం లేదన్నారు. ఎన్టిఆర్ ఆశయాలను నెరవేర్చే దిశగా బలహీనంగా ఉన్న చెరువుకట్టలు రుద్రవరం, చాగలమర్రి మండలాల్లో బలోపేతం చేసి, చెరువుల మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం రుద్రవరం మండల తహశీల్దారు మల్లికార్జునరావుకు వినతిపత్రం సమర్పించగా ఆయన స్పందిస్తూ రైతులు విన్నవించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్.రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామగురివి రెడ్డి, పార్థసారథిరెడ్డి, హరికృష్ణ, రామక్రిష్ణారెడ్డి, మహబుబ్బాష, దేవానందరెడ్డి, పట్నంరాముడు, రవికు మార్రెడ్డి, కొమ్మాశ్రీహరి, తిమ్మారెడ్డి, కృష్ణమోహన్రెడ్డి, వీరబ్రహ్మానందరెడ్డి, మహేంద్రారెడ్డి, పాల్గొన్నారు.